అందరి చూపు బీఆర్ఎస్ వైపే..


అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి


ప్రచారంలో మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్


పోటీల్లో గెలుపొందిన బాడీ బిల్డర్స్‌తో మర్రి రాజశేఖర్‌రెడ్డి


జవహర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


లోతుకుంటలోని శుభశ్రీ గార్డెన్స్‌లో మాట్లాడుతున్న మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి


గౌతంనగర్ డివిజన్ మిర్జాల్‌గూడలో ప్రచారం నిర్వహిస్తున్న మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత యాదవ్

- మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి
- ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలవడం ఖాయం
- మల్కాజిగిరిలో జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

అల్వాల్/గౌతంనగర్: మల్కాజిగిరి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల చూపు బీఆర్ఎస్ వైపే ఉందని మల్కాజిగిరిలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ డివిజన్ లోతుకుంటలోని శుభశ్రీ గార్డెన్స్‌లో టూవీలర్స్ మెకానిక్, ఆటో మొబైల్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మర్రి రాజశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ టూ వీలర్స్ మెకానిక్, ఆటో మొబైల్స్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వారికి సబ్సిడీ లోన్స్, ఆరోగ్య భద్రత కల్పిస్తామన్నారు. వీరికి ఒక సామాజిక భవనం ఏర్పాటు చేయాలని యూనియన్ నాయకులు అశోక్‌కుమార్, నరేందర్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, భాస్కర్‌గౌడ్‌లు మర్రి రాజశేఖర్‌రెడ్డిని కోరారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అల్వాల్‌లో..

అల్వాల్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మర్రి మమతారెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

వెంకటాపురంలో..

వెంటాపురం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్ సోమవారం మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికీ కర పత్రాలు పంపిణీ చేశారు.

గౌతంనగర్‌లో..

బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపునకు ఉపయోగపడతాయని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. పలు ప్రాంతాల్లో మర్రి మమతారెడ్డి, జితేందర్‌రెడ్డితో కలిపి ప్రచారం నిర్వహించారు.

మర్రికి మద్దతుగా ప్రచారం

మల్కాజిగిరి: బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్లలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, సీనియర్ నాయకులు వీరేశం యాదవ్, గౌలికర్ రవీందర్, కృష్ణగౌడ్ తదితరులు కాలనీల్లో ప్రచారం చేశారు.


వెంకటాపురంలో కార్పొరేటర్ సబితకిషోర్

బాడీ బిల్డర్స్ పోటీల్లో..

అల్వాల్: తెలంగాణ స్టేట్ బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్ఆర్ కృష్ణ గ్రౌండ్‌లో బాడీ బిల్డింగ్ చాంపియన్ మిస్టర్ తెలంగాణ కోసం వివిధ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి సర్టిఫికెట్లతో పాటు షీల్డ్‌లను ప్రదానం చేశారు. పోటీల నిర్వాహకుడు జార్జ్ ఫ్రాన్సిస్‌తో పాటు ముఖ్య అతిథిగా మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దాం

బోడుప్పల్: కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి అన్నారు. 20వ డివిజన్ సాయిరాంనగర్ కాలనీలో సోమవారం మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మియాదవ్‌తో కలిసి గడప గడప కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీలతో పేద, మధ్య తరగతి ప్రజల్లో వెలుగులు నిండుతాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు విసుగు చెందారని, ప్రచారంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, నేతలు బొమ్మక్ రమేష్, తోటకూర మల్లేష్, తోటకూర రవీందర్ యాదవ్, దేవరకొండ వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్పొరేటర్ అనిత ఇంటికి ప్రీతిరెడ్డి

- కారుకు అడ్డంగా కూర్చొని కాంగ్రెస్ నేతల నిరసన
- ఎన్నికల్లో ప్రలోభపెడుతున్నారని ఆరోపిస్తూ ఆగ్రహం

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనిత ఇంటికి సోమవారం బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు చామకూర ప్రీతిరెడ్డి వచ్చారు. గతంలో కాంగ్రెస్ తరపున గెలుపొందిన దానగల్ల అనిత బీఆర్ఎస్‌లో చేరగా, వారం రోజుల క్రితం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో ప్రీతిరెడ్డి కలిసి మళ్లీ బీఆర్ఎస్‌లో చేరాలని కోరారు.. తమను బీఆర్ఎస్‌లో చాలా ఇబ్బందులకు గురి చేశారని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వివరించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్పొరేటర్ ఇంటి వద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఇంటికి వచ్చి ఎన్నికల సమయంలో ప్రలోభపెడుతున్నారని వాదించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మంత్రి మల్లారెడ్డి కోట్ల రూపాయలకు టిక్కెట్లు అమ్ముకున్నారని, అలాంటి వారికి ఓట్లు వేయవద్దంటూ నినాదాలు చేశారు. అక్కడ నుంచి ప్రీతిరెడ్డి కారులో వెళ్తుండగా రోడ్డుకు అడ్డంగా కూర్చొని నిరసన తెలిపారు. అడ్డుకున్న వారిలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్, నాయకులు చెంచల నర్సింగ్‌రావు, గోపు రాము, జయేందర్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.

మంత్రి మల్లారెడ్డి బలవంతంగా కండువా కప్పారు

కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానన్న కార్పొరేటర్ భర్త

బోడుప్పల్: 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనిత భర్త యాదగిరి మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ వారం రోజుల క్రితం కార్పొరేటర్ అనిత, తాను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాం. మంత్రి మల్లారెడ్డి తనను సోమవారం పిలిచి బలవంతంగా కండువా కప్పారని వెల్లడించారు. తాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానంటూ సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ తరపున దేవేందర్‌నగర్ ఫేస్–2లో ప్రచారం నిర్వహించడం గమనార్హం.

కాంగ్రెస్ నేతపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

కుషాయిగూడ: ఉప్పల్‌కు చెందిన చిలుముల శ్రీనివాస్‌రెడ్డిపై కుషాయిగూడ పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల నేపథ్యంలో ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని ఓ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ బూత్‌కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో కాప్రాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ వింగ్ బాధ్యుడు పత్తికుమార్‌పై ఉప్పల్‌కు చెందిన చిలుముల శ్రీనివాస్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసి దుర్భాషలాడాడు. దీంతో మనస్తాపం చెందిన పత్తికుమార్ శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అద్భుతమైన ఉప్పల్ కావాలంటే బీజేపీని గెలిపించాలి


ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



ఉప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక నేతలు

ఉప్పల్: ఉప్పల్ బీజేపీ అడ్డా.. ప్రజా సేవకోసమే తాను బరిలో ఉన్నానని.. ఉప్పల్ ప్రజలు తనను అప్పుడు, ఇప్పుడు గుండెల్లో పెట్టుకున్నారని.. వారికి ఏ కష్టం వచ్చినా ముంగిట వాలిపోతానని ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఇక్కడి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ మేరకు ఉప్పల్‌లోని పలు ప్రాంతాల్లో స్థానిక నేతలు శ్రీనివాసశర్మ, మహంకాళి లక్ష్మణ్, సింగారం కార్తీక్, పుప్పాల వెంకటేష్ తదితరులతో కలిసి బీరప్పగడ్డ, ప్రశాంత్‌నగర్, ఇందిరానగర్, అంబేడ్కర్‌నగర్, కళ్యాణపురి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన పాలన కావాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధేనని, ఇప్పటి వరకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. ఓటు వేసే సమయంలో ఒకటికి పదిసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. తనను గెలిపించిన మరుక్షణం నుంచి అభివృద్ధి అంటే ఏమిటో మరోసారి చూపిస్తానన్నారు. అంతకుముందు చిలుకానగర్ డివిజన్‌లోని మండే మార్కెట్‌లో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు.

బీజేపీతోనే సుస్థిర సుపరిపాలన

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని రాంశంకర్‌నగర్‌లో సోమవారం ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి బీజేపీకే ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సీనియర్ బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతల దాడులు

మేడిపల్లి: మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి ఆగడాలకు ముగింపు పలికే రోజులు దగ్గరపడ్డాయని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ నగర అధ్యక్ష, కార్యదర్శులు తుంగతుర్తి రవి, పన్నా శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ అజయ్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల్లో అక్రమ మార్గాల్లో గెలిచేందుకు పన్నాగం పన్నుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యాలు, భౌతిక దాడులను తెగబడుతూ.. ఎలక్షన్ కమిషన్ నిబంధనల తుంగలో తొక్కుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల గుండాగిరి, దౌర్జన్యాలకు కాంగ్రెస్ ఏనాడూ బెదరదని, వారి ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

- ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు మేడిపల్లిలోని ఏవీ ఇన్ఫ్రాస్పైడ్‌లో అక్రమంగా నగదు నిల్వ చేశారని, విశ్వసనీయ సమాచారంతో ఆదివారం రాత్రి ఎన్నిల అధికారులు, పోలీసులు తనిఖీలు చేపడుతుండగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై స్థానిక మేయర్, ఆయన అనుచరులు దాడికి పాల్పడటమే కాకుండా మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు.
- అపార్ట్‌మెంట్‌లోని ఓ ఫ్లాట్‌లో పంపిణీకి సిద్ధంగా చీరలు, నగదు ఉంచారన్నారు. మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. బర్త్‌డేలు, పెళ్లి రోజుల పేరుతో మందు పార్టీలను ఏర్పాటు చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల నియమావళికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నాయకులపై అధికారులు చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు.

అభివృద్ధిని చూసి ఓటువేయండి


చర్లపల్లి చెరువు వద్ద చట్ పూజలో బండారి లక్ష్మారెడ్డి


ఉప్పల్‌లో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: అభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ ప్రభుత్వామని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నాచారం హెచ్ఎంటీనగర్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీలో పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఉప్పల్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అబద్ధాపు ప్రచారాలతో మోసపోవద్దని పేర్కొన్నారు. తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ఉప్పల్ ఎంత అభివృద్ధి జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. హెచ్ఎంటీనగర్‌కు చెందిన పలువురు టీడీపీకి చెందిన నేతలు బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్‌శేఖర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

కుషాయిగూడ: సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టబెడుతుందని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా సోమవారం ఆమె ఇందిరా గృహకల్ప కాలనీ, న్యూవిరాట్‌కాలనీ, జేజే కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు, ఆటోడ్రైవర్లు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడం, పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేత బండారి నీలంరెడ్డి వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారందరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

అయ్యప్ప దీక్షతో ఆధ్యాత్మికం ఆరోగ్యం

రామంతాపూర్: ఇందిరానగర్‌లోని శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో నందూరి నారాయణ గురు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల సన్నిధానాన్ని సోమవారం ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు 40 రోజులు కఠోర ఉపవాసల దీక్షతో అయ్యప్ప స్వామికి ప్రతిరోజూ నిర్వహించే ప్రత్యేక పూజలతో వారిలో ఆధ్యాత్మిక భావన పెరిగి ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు ఉమేష్‌గౌడ్, శివ, వరుణ్ యాదవ్, లింగం పాల్గొన్నారు.


అయ్యప్ప స్వాములతో బీఎల్ఆర్


చర్లపల్లిలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


చర్లపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత ప్రభాకర్‌రెడ్డి


నాచారం హెచ్ఎంటీనగర్‌లో పాదయాత్ర చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి


కార్పొరేటర్ ప్రభుదాస్ సమక్షంలో చేరుతున్న కాంగ్రెస్ నేతలు, ఆటోడ్రైవర్లు

ఏ కష్టమొచ్చినా అందుబాటులో ఉంటా..


కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి


ఎన్ఎఫ్‌సీ గేట్ వద్ద ఉద్యోగులు, కార్మికుల మద్దతు కోరుతున్న పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి

కుషాయిగూడ: ఎమ్మెల్యేగా గెలిపించండి.. ఏ కష్టమొచ్చినా అందుబాటులో ఉంటానని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం కుషాయిగూడ కూరగాయాల మార్కెట్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వ్యాపారులను కలిసి తనకు మద్దతు తెలపాలని కోరారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. అలాగే మార్కెట్‌లో వసతులు, వ్యాపారుల సమస్యలను తీర్చేందుకు నా పూర్తి సహకారం అందజేస్తానన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్ఎఫ్‌సీ వద్ద ప్రచారం చేశారు. తనకు మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఉద్యోగులు, కార్మికులను అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కొత్త అంజిరెడ్డి, గడ్డం యాదగిరి, సీతారాంరెడ్డి, గోపాల్‌యాదవ్, పెద్ది శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

అభివృద్ధి.. సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

కుషాయిగూడ: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీఎస్ బోస్ అన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, హెచ్‌బీకాలనీ, కృష్ణానగర్, తిరుమలనగర్, మంగాపురం కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, అవినీతిని వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించి కేసీఆర్‌ను ఇంటికి పంపాలన్నారు. మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్‌రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎస్వీ కిట్టు..

మల్లాపూర్: డివిజన్‌కు చెందిన ఎస్వీ కిట్టు 200 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎస్వీ కిట్టు మాట్లాడుతూ పరమేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం తామంతా కృషి చేస్తామన్నారు. అనంతరం మందముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం మీరంతా పనిచేయాలని, మీ కోసం రాబోయే ఐదేళ్లు పని చేస్తానన్నారు.

కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో చేరికలు కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ గెలుస్తుందనే నమ్మకంతోనే పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఫిరోజాఖాన్, సోనిగౌడ్, సంతోషిగౌడ్, సాయిబాబా, విష్ణు, ప్రభు, ప్రవీణ్, సుధాకర్, బాలరాజ్, రాజు, నర్సింహారెడ్డి, రత్నరెడ్డి, అక్బర్, జహంగీర్, రోహిత్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీను, మల్లేస్, రవీంధర్, మురళి, ఆనంద్, కేశవ్ ఉన్నారు.

లారీ ఓనర్స్‌కు మద్దతుగా ఉంటా..

రామంతాపూర్: రామంతాపూర్ మెయిన్ రోడ్డులో ఉన్న బిల్డింగ్ మెటీరియల్, ఇసుక సరఫరా చేసే లారీ ఓనర్స్‌ను సోమవారం ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి కలిసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలు తనకు తెలుసని, తాను గెలిచిన తరువాత అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో పలువురు లారీ ఓనర్స్ ఇసుక మెటల్ సప్లైయిదారులు ఉన్నారు.



ఎస్వీ కిట్టును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి


ఇసుక మెటల్ సప్లై దారులతో కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి


హెచ్‌బీకాలనీలో పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న సీపీఐ నేతలు


కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరుతున్న పరమేశ్వర్‌రెడ్డి